
# మా ఊరు పోయింది

కౌకౌని కమల



దాదాపు పదిహేను సంవత్సరాల తరువాత విమానం దిగి నా దేశం నేల మీద కాలు పెడుతున్నప్పుడు ఆనందంతో నా హృదయం ఉప్పొంగింది. నా కళ్ళు సజలాలు అయ్యాయి.'

గ్రీష్మంలో తాకిన వర్షపు చినుకులా నా ఒళ్ళు పులకలెత్తింది. ఎందుకంటే ... సరిగా నా పదమూడవ ఏట నాన్నతో కలిసి విదేశాలకి వెళ్ళిపోయాను.

ఈ పదిహేను సంవత్సరాలు నా జీవితం అక్కడే గడిచిపోయింది. అయినా నేను నా దేశాన్ని, ఎక్కడో ... గోదావరీ తీరంలో వున్న ఒక మారుమూల కుగ్రామాన్ని, మా పెంకుటింటిని, మా ఎత్తు అరుగుల వీధిబడిని, నేను, నా స్నేహితులు తేగలు నములుతూ గెంతులేసిన ఆ చేలగట్లని, మా పొలంపక్కన వున్న ఆ తియ్యమామిడి చెట్టుని, మా పెరటిజాంచెట్టుని ...

... నేను మరిచిపోలేదు.

అంతేకాదు –

వీటన్నింటితోపాటు నా చిన్ననాటి స్నేహితురాలు కోకిలని కూడా నేను మరిచిపోలేదు.

కోకిల!

ఆమె పేరు గమ్మత్తుగా వుంది కదూ?

ఆమెతో నా అనుబంధం అంతకంటె ఆనందం అయ్యింది. ఈ రెండింటిని మించి నది ఆమె గానం. అవును. మేం ఇద్దరం కల్సి ఎన్నెన్ని ఆటలు ఆడుకున్నాం? ఆడ–మగ పిల్లలు వేరు వేరుగా ఆడుకునే ఆటలన్నీ మేం ఇద్దరం కల్సి ఆడుకున్నాం. చెమ్మచెక్క, అచ్చంగాయలు, గోటీలు, బొంగరం తిప్పటం, వెన్నెల రాత్రులు దాగుడుమూతలు. అట్లతద్దికి ఆ తెల్లవారుఝాము ఆ చిరుచలిలో మర్రిమానుకి వేసి ఊగిన ఉయ్యాలలు ...

నేనెలా మరిచిపోగల్ను?

పలకాబలపం దగ్గర్నుంచి పన్నెండేళ్ళు కలిసి సాగిన మా స్నేహం! ... ప్రేమా–పెళ్ళి లాంటి పదాలకి అర్థం తెలియని పాలలాంటి స్నేహం.

కాకిఎంగిలి చేసి తిన్న ఆ జామకాయలు, చెరుకుముక్కలు, పొట్లాలుకట్టి తెచ్చుకున్న ఆ తాయిలాలు, చెరువులో ఈతలుకొట్టి పోటీలుపడి కలువపూలు తెంపిన ఆ రోజులు ...

నేను అమెరికా వెడితే మాత్రం ఏం – చంద్రమండలం ఎక్కితే మాత్రం ఏం?

ఎంత దూరంలో వున్నా ఆ ఆత్మీయతని మరిచిపోగలనా?

ఆ మధురమైన చెలిమిని చెరిపెయ్యగలనా? జాజిపూలు రాతిమీద పడినా దాని పరిమళం రాతికి అంటుతుందేమోగాని ఆ రాతి కాఠిన్యం పూలకి అబ్బుతుందా?

ముఖ్యంగా కోకిల

అది ఒక పక్షిపేరు

ఆడపిల్లలకి వుండటం అరుదు.

అదంతా వాళ్ళ నాన్న చాదస్తం. ఆయన కవి, పండితుడు. ముఖ్యంగా వసంత ఋతువన్నా, కోయిల పాటన్నా ఆయనకి చాలా ఇష్టం. అందుకే ఒక్కగానొక్క కూతురికి కోకిల అని పేరు పెట్టాడు. చిన్నతనం నుంచి సంగీతం నేర్పించాడు.

కోకిల కోకిలలావే మధురంగా పాడేది. కాని కోకిలలా మాత్రం వుండేదికాదు. చిలకలా వుండేది. నొక్కుల జుట్టు, కోల కళ్ళు, చామనచాయకంటె మెరుగైన రంగు. అప్పుడు కోకిల ఎనిమిది చదువుకునేది. నా వయసు పదమూడు. పదవతరగతికి వచ్చాను. ఎలిమెంటరి స్కూలు వరకే మా ఊళ్ళో చదువుంది.

# వెన్నెలమ్మ



మా చెల్లెమ్మ జెడలోని
మల్లెల్లాగే
ఆకాశంలో నక్షత్రాలు పూసాయి
మా చెల్లెమ్మ కన్నుల్లో
పొడిచిన చంద్రుడు
ఆమె నవ్వుల్లోని
వెన్నెలై కురుస్తున్నాడు

x x x

అమ్మా! చెల్లెమ్మా!
నీ గజ్జాల పట్టాల గలగలల నుండి
మన ఊరి చెరువులో
ముత్యాలు మొలిచాయి...
ఉయ్యాల పండక్కి
నీ కాళ్ళ గోరింటాకుతో
మన పల్లె ఊడల మర్రికి
మంకెనలు పుసాయి గదమ్మా!
చెల్లీ! నాకు చలిజరమొచ్చి
వణికి పోతున్నప్పుడు
నీ కొత్త వోణీ కప్పి
నా కళ్ళు తడిసావు గదే...!
తల్లీ! నా బొక్కుల కోపం
నీ దిద్దులు పెట్టి
"అన్నా! నువ్వన్నా చదువుకోరా
మన కట్టాలు తీరతాయి" అన్నపుడు
నా గుండె చెరువయింది గదమ్మా!
జెండా పండక్కి నువ్వు
పిల్కు లంగా కట్టి
ఊరేగింపు కెళితే
అంబోతు కళ్ళల్లో
కారం బడింది గదరా...!
అమ్మా!
నువ్వు ఊరు మేపిన వెన్నెలవుతావనుకుంటే
నేను అక్షరాన్ని వొదిలి
అయుధాన్ని అయ్యేవాణ్ణి గదే...!

— కత్తి పద్మారావు

హైస్కూలుకి మాత్రం పొరుగూరికి వెళ్ళేవాళ్ళం. ఎడ్లబండి మీదో, వాహనంమీదో ... ఏ వాహనం దొరికితే దానిమీద.

రోజూ ఏవో బండ్లు ఈ ఊరినుంచి ఆ ఊరికి – ఆ ఊరి నుంచి ఈ ఊరికి వెళుతూనే వుండేవి. అంతా వ్యవసాయదారులు.

మా ఊరు నుంచి ఓ ఆరుమంది పిల్లలం వెళ్ళేవాళ్ళం.

అంతా మగపిల్లలు. కోకిల ఒక్కర్తే ఆడపిల్ల. ఆమె నా ఫ్రెండ్!

ఆమె తండ్రి పండితుడు కావడంవల్ల ఆయనకి చదువు విలువ తెల్సు. అందుకే పొరుగూరు చదువుకి పంపించాడు.

మా ఊరుపక్క కాలవ ప్రవహించేది. ఈ ఒడ్డు నుంచి ఆ ఒడ్డుకి–ఆ ఒడ్డు నుంచి ఈ ఒడ్డుకి బల్లకట్టు వేసేవారు. అవసరం లేకపోయినా నేను కోకిల పుస్తకాల సంచి భుజాన వేసుకుని బల్లకట్టు ఎక్కి ఆ ఒడ్డుకి వెళ్ళి అట్నుంచి ఇటు వచ్చేవాణ్ణి.

మా ఊళ్ళో సినిమా కూడా వుండేది కాదు.

పక్క ఊరిలో టూరింగ్‌టాకీస్ వుండేది. అన్ని పాత డొక్కు సినిమాలే వచ్చేవి. క్యారేజీల్లో టిఫిన్లు, ఫ్లాస్కుల్లో కాఫీలు పోసుకుని బళ్ళు కట్టుకుని మా ఊరి నుంచి ఆడాళ్ళు పిల్లల్నేసుకుని వెళ్ళేవారు. అగ్గిబరాటా, జయసింహ, భలేరాముడు, పాతాళభైరవి, మిస్సమ్మ, మల్లీశ్వరి ... ఇవన్ని నేను కోకిల కలిసి చూసిన సినిమాలే.

మా ఊళ్ళో అదీ మా వీధిలోనే రామాలయం వుంది. మా ఊరికి మధ్యగా చెరువు పక్కన బాలాత్రిపురసుందరీ ఆలయం వుంది. సాయంత్రం అయ్యేసరికి మా ఊరి పిల్లలందరం గుళ్ళో మండపం పక్కన చేరేవాళ్ళం.

"వీళ్ళు ఎక్కడ తిరుగుతున్నారో పురుగుపుట్ర వుంటుంది. వీళ్ళు ఆటల్లో పడ్డారంటే స్పర్శ వుండదా" అనేవాడు. పాలెగాళ్ళు ముందుగా. మా ఇద్దర్ని వెతికే చోటు ఆ తియ్యమామిడి చెట్టు, త్రిపురసుందరిగుడి మండపం, మా పెరటి జాంచెట్టు ...

మా ఊళ్ళోనూ మా పొరుగూరి స్కూల్లోనూ మేం ఇద్దరం మంచి స్నేహితులం అని, బాల్య మిత్రులం అని, జంటపక్షులం అని అంతా అనేవారు. మా తెలుగు మాస్టారు జంటకవులు కూడా అవ్వండర్రా పోనీ జంట సంగీత విద్వాంసులు అవ్వండి అనేవారు.

ప్రేమ–పెళ్ళి అన్న పదాలు తెలియని కల్మషం ఎరుగని రోజులు అవి.


కాని మేం ఇద్దరం చాలా ఆపేక్షగా వుండే వాళ్ళం. కోకిలని చూడకుండా నేను వుండలేకపోయేవాణ్ణి. కల్సి చదువుకునేవాళ్ళం. కల్సి స్కూలుకెళ్ళేవాళ్ళం. కల్సి ఆడుకునేవాళ్ళం. కల్సి లంచ్ చేసేవాళ్ళం.

నా పేరు ఆత్మచరణ్‌రెడ్డి. కాని నాకు అసలు శ్రీచరణ్ అని తాతయ్య పేరే పెడదాం అనుకున్నారట. కాని నా నక్షత్రం ప్రకారం మొదటి అక్షరం 'ఆ' రావాలని జ్యోతిష్కులు చెప్పడంతో నాకా పేరు పెట్టారట. ఇంట్లో, బళ్ళో అంతా చరణ్ అని పిలిచేవారు. కాని కోకిల మాత్రం 'ఆత్మా' అని పిలిచేది. నేను 'కోకి' అనేవాడ్ని.

అలా క్రమంగా నాన్న పట్నం వాతావరణానికి అలవాటు అయ్యారు. పట్నం బిజినెస్ లాభాలు సంపాదించింది. నాన్న స్నేహితుడు వ్యాపార సంబంధంగా విదేశాలకి ప్రయాణం పెట్టుకుని నాన్నని రమ్మన్నాడు. "ఇద్దరం కల్సి అక్కడ బిజినెస్ చేద్దాం అన్నాడు". అలా నాన్న విదేశాలకి వెళ్ళారు. నా పదవ తరగతి పరిక్షలు అవ్వగానే నన్ను తీసుకెళ్ళిపొయ్యాడు.

మా తాతయ్యకి నాన్నమ్మకి అది ఇష్టం లేదు. నాన్నని వాళ్ళు పెళ్ళి చేసుకోమన్నారు. కనీసం నన్ను అయినా వాళ్ళ దగ్గర వుంచమన్నారు. నాన్న ఏది ఒప్పుకోలేదు. "వాడు ఈ పల్లెటూళ్ళో ఏం పైకి వస్తాడు?" అని నన్ను విదేశాలకి తీసుకెళ్ళాడు.

మూడు నెల్లకోసారి నాన్న మా ఊరు వచ్చేవాడు.




నేను తొమ్మిది పాసయి పదిలోకి, కోకిల ఏడు పాసయి ఎనిమిదిలోకి వచ్చాం.

అప్పుడు మా ఇంట్లో ఓ విషాదం జరిగింది. మా అమ్మ పాము కరిచి అప్పటికప్పుడు నురగలు కక్కుకుని ఎక్కిళ్ళు పెట్టి చచ్చిపోయింది. నాన్న ఆ విషాదం భరించలేక పిచ్చివాడిలా తయారయ్యాడు. మా అమ్మ నాన్నకి అత్త కూతురు. చాలా ప్రేమగా వుండేవారు. అమ్మ మరణం నాన్నకి అశనిపాతం. నాన్న దిగులు చూసి తాతయ్య కృంగిపొయ్యాడు. నాన్న స్నేహితుడు ఒకాయన పట్నంలో ఎక్స్‌పోర్టు బిజినెస్ చేసేవాడు.

ఆయన నాన్నని పట్నం తీసుకెళ్ళాడు. తాతయ్య ఒప్పుకోలేదు. అయినా నాన్న వెళ్ళారు.

కాని నేను మాత్రం అక్కడే వుండిపోయేవాడ్ని. అక్కడ నాన్న మరో అమ్మాయిని పెండ్లి చేసుకున్నాడు.

నాన్నతో అమెరికా వెడుతున్నందుకు నాకు ఆనందం అనిపించినా నా ప్రియ నెచ్చెలిని, మా ఊరుని, ఆ తియ్య మామిడిచెట్టుని, గుడిమండపాన్ని, మా పెరటి జాంచెట్టుని, నా ప్రియాతి ప్రియం అయిన నా నెచ్చెలి కోకిలని విడిచివెడుతున్నందుకు నాకు ఏడుపు వచ్చింది. తెల్లారి ప్రయాణం అనగా ఆరోజు పల్చని సంజె వెలుగులో తియ్య మామిడిచెట్టుకింద కూర్చొని మేం ఇద్దరం ఏడ్చాం కూడా.

"ఉత్తరం రాయి" అంది కోకిల.

"నువ్వూ రాయి" అన్నాను నేను.



మిగతా 140వ పేజీలో

## స్నేహాలు

సీతాకోక చిలుక
పువ్వుకు పూచిన
రంగుల పువ్వు
రాత్రి ఆకాశం
పగటి పూట
పూల చెట్టు
పొన్నాయి పువ్వు
రెమ్మల చెవికి
వ్రేలాడే జూకా
ఆకులు
కాయలు తొడుక్కున్న
హరిత వస్త్రాలు
చెలిమి
కడిగిన ముత్యం
ఇంకాస్నానించని పసికందు
పక్షి
ఆకాశపు మెడలో
వ్రేలాడే లాకెట్
కల
కళ్ళని వదలని
ప్రియ నేస్తం
వెన్నెల
నేలకు ఆకాశం వేసిన
వెండి తాపడం

— జుగాష్‌విలి

ఈ విశేషాలన్నీ కోకిలకి చెప్పాలనిపించింది. మేం ఇద్దరం కలుసుకుంటే కాలం తెలియకుండా చెప్పుకోదగినన్ని కబుర్లున్నాయి నా దగ్గర. కాని ఎలా?

గ్రీష్మంలో చినుకు రాలినట్టు అప్పుడప్పుడూనే ఇలాంటి తలపులు ...

ఆ తరువాత నాలుగేళ్ళకి కాబోలు మా అవ్వ చచ్చిపోయింది. అప్పుడు కూడా నాన్న నన్ను తీసుకెళ్ళలేదు. ఒక్కడే వెళ్ళాడు. పొలం కౌలుకి ఇచ్చి తాతయ్యని బాబయ్య దగ్గర విడిచి వచ్చాడు. ఆ తరువాత ఆరునెల్లకి ఒకసారి వెళ్ళివస్తున్నాడు. నాకు ఆ అవసరం లేకపో యింది.

పి.హెచ్.డి. పూర్తిచేసి అమెరికన్ ఫెలోషిప్ సంపాదించుకున్నాను. ఇండియా నుంచి చదువుకి అమెరికా వచ్చే ఎందరో స్టూడెంట్స్, అదీ మావైపువాళ్ళు, మా ఊరి దగ్గరవాళ్ళు నాకు పరిచయం అయ్యారు. నాకు మంచి స్నేహితులు కూడా అయ్యారు. ఆనోట ఈనోట కోకిల గురించి ఏదో తెలుసుకుంటూనే వున్నాను. అప్పుడప్పుడూ బాబయి ద్వారా కూడా మా ఊరి సంగతులు అడుగుతూనే వున్నాను ఫోన్‌లో దానా దీనా నేను తెలుసుకున్నదేమిటంటే కోకిల హాస్టల్‌లో వుండి పట్నంలో పైచదువులు చదువుతూందని, గవర్నమెంట్ ఉద్యోగం వస్తేనేగాని పెళ్ళి చేసుకోనందని ...

ఇలా ఏవో నీలివార్తలు వినవచ్చాయి. నా మనసు ఆనందపడింది. ఆనాడు లేని మధు రోహలేవో చెలరేగాయి.

ఇప్పుడు నాకు పెళ్ళి వయసు వచ్చింది.

అమెరికా పిల్ల వద్దని నాన్న ఇండియాకి పంపిస్తున్నారు. నెలరోజులు శెలవుమీద ఇండియాకి వెళుతున్నాను. మా చుట్టాల్లోనే ఎం.బి.బి.ఎస్., ఇంజనీరింగ్‌లు చదివిన అమ్మాయిలు వున్నారని, అందులో కొంతమందికి చెప్పి వుంచామని, నే అమ్మాయిని సెలక్ట్ చేసుకుంటే మిగతా విషయాలు వాళ్ళు చూస్తామని చెప్పారు.

అందుకే పదిహేను సంవత్సరాల తరువాత తిరిగొచ్చిన వసంతంలా నేను మా దేశానికి వచ్చాను. మన గెడ్డమీద కాలు పెట్టినప్పట్నుంచి మా ఊరు జ్ఞాపకం వస్తుంది. నా ఆలోచనల్లి అన్నీ కోకిల చుట్టూనే తిరుగుతున్నాయ్. ఆ చిన్ననాటి స్నేహపరిమళాలు నన్ను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయ్. నా కళ్ళనిండా కోకిల రూపమే కదులుతూంది. ఆరు నెల్ల క్రితం దాకా ఆమెకి ఇంకా పెళ్ళి కాలేదని, ఉద్యోగాల వేటలో ఏవో పరీక్షలు రాస్తూందని విన్నాను.

మన ఇండియాలో ఈ ఆరునెల్ల కాలంలోనే ఒక ఆడపిల్లకి అదీ ఒక సామాన్య కుటుంబం లోని అమ్మాయి పెళ్ళి అవుతుందని, ఉద్యోగం వస్తుందని నేను అనుకోవడంలేదు. నాలో ఏవేవో చిలిపి ఊహలు పరుగులుపెడుతున్నాయి ...

నిజానికి ఇప్పుడు నాకు మా ఊళ్ళో ఏం లేదు ఆస్థిపరంగా. కాని అంతకంటె విలువైన నా

"మళ్ళీ ఎప్పుడన్నా వస్తావా?" అంది.

"ఎందుకు రాను? సెలవులకి వస్తాగా" అన్నాను నేను.

"అసలు మా అమ్మ చనిపోవడం వచ్చింది" అంటు మళ్ళి ఏడ్చాను. నేను ఏడుస్తుంటే కోకిల ఏడ్చింది. నా కన్నీళ్ళు కోకిల, కోకిల కన్నీళ్ళు నేను తుడుచుకున్నాం.

నేను నాన్నతో అమెరికా వచ్చాక చాలాసార్లు మా ఊరు, కోకిల జ్ఞాపకం వచ్చారు. కాని ఆ వయసులో ఇండియాకి ఉత్తరాలు ఎలా పోస్టు చెయ్యాలో తెలియదు. అమెరికా కొత్త. ఒకసారి నాన్నని అడిగాను కోకిలకి ఉత్తరం రాస్తానని. ఉత్తరాలు పత్తరాలు కుదరదు, నోరు మూసుకుని నీ చదువేదో నువ్వు చదువుకో. ఇక్కడి నుంచి ఇండియాకి ఉత్తరం అంటే మాటలా?" అన్నాడు నాన్న.

నాన్న తరచూ ఇండియాకి వచ్చేవాడు. నేనూ వస్తానవేవాడ్ని. కాని నాన్న ఒప్పుకునేవారు కాదు. వీసా దొరకడం కష్టం. మేం అంటే బిజినెస్ మీద వీలవుతుంది" అనేవాడు.

మా ఊరూ, వాతావరణం క్రమంగా మరుపు తెరల్లోకి వెళ్ళాయి.

అమెరికా అక్కడి వాతావరణం, ఆ కారులు, ఆ వేగం ... వేరే లోకంలోకి నా జీవితం మలుపు తిరిగింది. అసలు ఆ ప్రపంచమే వేరే స్పీడు యుగం. కంప్యూటర్ యుగం.


కాని ఎప్పుడన్నా మంచి సంగీతం విన్నా, మాంగోజెల్లి తింటున్నా, "స్లీపింగ్ బ్యాగ్"లో ముడుచుకుని కిటికీ దగ్గర కూర్చుని అద్దం లోంచి బయట పడుతున్న మంచువానని చూస్తున్నా నాకు కోకిల జ్ఞాపకం వచ్చేది. తెల్లారి పారలతో ఆ మంచు కుప్పలు తొలగిస్తే గాని రోడ్డుమీద కాలు పెట్టేటట్టు వుండదు. చెట్లనిండా, గుట్టలనిండా, ఇళ్ళనిండా ఎక్కడ

పడితే అక్కడ దూది కుప్పలు పోసినట్టు మంచు ... డిగ్నిటీ ఆఫ్ లేబర్. పెద్ద పెద్ద ప్రొఫెసర్ల పిల్లలు కూడా పేపర్ బోయ్‌లుగా, కేంటీన్ కీపర్లుగా పనిచేస్తారు. వాళ్ళ అవసరాలకి సరిపడా వాళ్ళు సంపాయించుకుంటారు.

మనసు ఏ తియ్య మామిడికొమ్మల్లోనో ఏ జాజిపూల రెమ్మల్లోనో చిక్కుకుని పోయింది. అందుకే టాక్సీడ్రైవర్‌కి చెప్పాను. మా ఊరు పోనిమ్మని ...

అంత దూరం నుంచి వచ్చి మా ఊరుదాటి ... నేను పుట్టిపెరిగిన పల్లెని దాటి ... కోకిలని చూడకుండా వెళ్ళగలనా?

అప్పుడు పరికిణీ జాకెట్టులో వున్న కోకిల ఇప్పుడు చీరలు కట్టుకుంటోందా? అప్పుడు జడ కుప్పెలు వేసుకునేది. ఇప్పుడు వాలుజడ వేసుకుంటోందా? లేక ఈ కాలం అమ్మాయిలా జుత్తు కత్తిరించుకుని రబ్బరు బ్యాండ్ బిగిస్తోందా? ఆ కోలకళ్ళు ఇంకా వాలుగా సాగాయా? తొడమీద తాళం కొడుతూ ఇంకా అలాగే సంగీతం పాడుతోందా? ...



నా పెదాలు అప్రయత్నంగా చిరునవ్వుతో విచ్చుకున్నాయి. ఎప్పుడూ లేని ప్రేమభావన ఏదో వాలో ఉరకలెత్తుతూంది. నా మనసు ప్రలోభపడుతుంది.

టాక్సీ మా ఊళ్ళోకి ప్రవేశిస్తున్నకొద్దీ నా మనసు ఉద్విగ్నం అవుతూంది. శరీరంపై రోమాలు నిగ్గబొడుచుకుంటున్నాయి. కోకి ... కోకి ... ఉరకలెత్తే గోదావరిలా నా మనసు పరవళ్ళు తొక్కుతూంది. అదిగో ... అదే మా పొలంగట్టు. అదిగో నా ప్రియమైన తియ్యమామిడి చెట్టు. అయ్యో ... అహ ... అది మా పొలం కాదా. ఆ చెట్టు మాది కాదా. అదేమిటి? ఇక్కడ ఇన్ని దుకాణాలున్నాయి? మా పొలం పక్కన దుకాణాలు లేవే!? అసలు ఇన్ని ఇళ్ళు ఎక్కడ్నుంచి వచ్చాయి? మా ఊరిచివర బస్సు దిగి అడుగు వెయ్యగానే పచ్చని చేలు కోకిల పాటలు తామరలు నిండిన చెరువులు కలువబాలలు విరగబూసిన నీళ్ళకుంటలు వుండేవి.

కాని అవన్నీ ఇప్పుడేవి? ఇన్ని ఇళ్ళు ఇన్నన్ని దుకాణాలు ఎక్కడ్నుంచి వచ్చాయ్? అసలు మా ఊరంత ఎర్రమట్టి రోడ్డుకదా? కాని ఇప్పుడు తారురోడ్డు కనిపిస్తుందేమిటి? అరె ... సిటీ బస్సులు కూడా ఊళ్ళోకి వస్తున్నాయ్. అబ్బబ్బ ... ఈ సినిమా పాటలు హోరు


మా సభ్యులకు, శ్రేయోభిలాషులకు, క్షేత్ర సిబ్బందికి

"దీపావళి శుభాకాంక్షలు"

విజయవంతంగా నడుస్తున్న గ్రూపులు

సాయి దుర్గా నగర్
(భవానిపురం, ఐరన్ మార్కెట్ దగ్గర)

సాయి భవానీ నగర్
(పాయకాపురం)

సాయి గౌతమి పురం
(పోరంకి)



K. PURNACHANDRA RAO
Managing Director (GANDHI)




M. VEERANJANEYULU
Executive Director

SAI NAGARJUNA HOUSING

సాయినాగార్జున హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్

(హోటల్ ఇలాపురం ఎదుట, ఎర్నేని మెన్షన్ గాంధీనగర్, విజయవాడ-3. ఫోన్: 77345

SREENEW ★ BHAVANI PUBS



# సత్యసముద్రం కోసం

చరిత్రంటే
చీలిన మా నెత్తుటి కండల్ని
వొక చీకటిని గుర్తుకు తెప్పిస్తుంది
చీకటి మాకెప్పుడూ
వెలుగుకోసం వొక పోరాటాన్ని
విజయానికి వొక ఆయుధాన్ని
వెతికించింది
నేల ఎప్పుడూ
మాకొక బతుకును
వొక నడకను నేర్పింది
నడకెప్పుడూ
వొక సత్యసముద్రం కట్టలు తెంచుకోవడానికి
మా ప్రాణాల్ని ఉప్పెన చేస్తోంది
మమ్మల్ని
మనువాడిన సంకెళ్లు
తెగిపడే శబ్దాలనుంచి
ఇప్పుడొక సూర్యుడు పుట్టుకొస్తున్నాడు
వెలుగు రవ్వమమ్మల్నత్తుకునే క్షణానికి
మేమే వొక ఆయుధమై నిలబడతాం

—దళిత బాలూ

ఏమిటి? ఓహో ... అవన్ని హోటల్స్ కాబోలు. దానికి తోడు ఈ లాటరీ వ్యాన్‌వాడి గోల అసలు ఇది మా ఊరేనా? లేక ...

"సార్ ... "

డ్రైవర్ పిలుపుకి కంగారుగా చూశాను.

"ఎటు వెళ్ళాలి సార్?"

"ఆ ... అ ... అదే ... నా ... కు అర్థం కావడంలేదు. అసలు ఇది మా ఊరు అవునో కాదో ఎవర్ని అయినా అడిగి ... అబ్బే ... అక్కర్లేదు అదిగో మా ఊరి బోర్డు. ఇది మా ఊరే. రామాలయం వీధికి వెళ్ళాలి. ఎవర్ని అయినా అడుగు దారి ..." గొణిగినట్టు అంటూ తల తిప్పకున్నాను. నా కళ్ళనిండా నీళ్ళు తిరుగుతున్నాయ్.

మా ఊరు నాగరికత సంతరించుకుంది.

"అటు పక్కట సార్ ..." డ్రైవర్ కారు తిన్నగా పోనిచ్చి ఎడంపక్కకి మలుపు తిప్పాడు.

ఆ ... అదిగో రామాలయం. అది మాత్రం ఎక్కడా ఇంకా మారలేదు. ఆ ... అదిగో మా కవిగారి ఇల్లు. అదీ మారలేదు. సరికదా ఇంకా కుంగి చివికిపోయిందేమిటి? అదిగో మేం ఆడుకున్న అరుగు. అదిగో వేపచెట్టు. ఆ వీధి మాత్రం చాలావరకు ఎప్పటిలాగే వుంది.

ఆనందంగా కారు దిగి తెరిచి వున్న కవిగారి ఇంట్లోకి పరిగెత్తాను. కారు శబ్దానికి, నా బూట్ల శబ్దానికి కాబోలు కోకిల తండ్రి, తల్లి గబగబా ఇవతలకి వచ్చారు.

సిమెంట్ కలర్ జీన్స్‌లో గడపలో నిల్చున్న నన్ను చూస్తూనే వాళ్ళిద్దరూ విస్తుపొయ్యారు.

"ఎ ... ఎ ... వ ... రు ... కా ... కావాలి బాబూ!?" కవిగారి కంఠం ఒణికింది.

నేను చిరునవ్వుతో గాగుల్స్ తీసి కవిగారి పాదాలకి నమస్కరించాను. "నేను కవిగారూ! మీ ఊరి ప్రెసిడెంట్ తిరుపతిరెడ్డిగారి మనవడ్ని ఆత్మచరణ్‌ని. కోకిల ఏది?" అంటు చుట్టూ ఆత్రంగా కలయచూస్తున్న నా కళ్ళు ఎదురుగా చూస్తూనే అట్టే నిలిచిపొయ్యాయి. ఎదురుగా గోడకి కోకిల పెద్ద బస్ట్‌సైజ్ ఫోటో ... దానినిండా పూలదండలు ... కుంకుమబొట్టు. పక్కనే వెలుగుతున్న జీరోవాల్టు బల్బు.

"ఆ ... దిగో బాబు నీ స్నేహితు రాలు. లక్షన్నర దాకా కట్నం ఇచ్చి రెండేళ్ళ క్రితం ఘనంగా పెళ్ళి చేశాను. ఒక్క బిడ్డ అని తాహతుని మించి బంగారం కానుకలు పెట్టాను. నా తదనంతరం ఈ ఇల్లు వాకిలి దాందే అని కూడా చెప్పాము. కాని అల్లుడు ఈ ఇల్లు అమ్మి డబ్బు తెమ్మని వేధించేవా డట. ఇల్లు అమ్మితే అమ్మా నాన్న గతేమిటని ఇది ఎదురుతిరిగిందిట. విషయం తెల్పి ఇల్లు అమ్మటానికే నిశ్చయించుకున్నాను. మాదే ముంది బాబు. వయసు అయిపోయినవాళ్ళం. ఇల్లు అమ్మి డబ్బు ఇద్దాం అనే అనుకున్నాను. కాని వాళ్ళిద్దరి మధ్య ఇంతలో ఏం గొడవ జరిగిందో తెలియదు. స్టౌ పేలిందని వాళ్ళు చెప్పారు. వరకట్నం చావని పేపర్లు రాశాయి. ఏదైతేనేం? నా కోకిల బతుకు బుగ్గిపాలు అయింది. అప్పటికి దానికి ఏడవ నెల ..."

కవిగారి గొంతు పూడుకుని పోయింది. నిలబడలేనివాడిలా చప్పన పక్కనే వున్న బల్ల మీద కూలబడిపొయ్యాడు. అప్పటికే కోకిల తల్లి నోట్లో చెంగు కుక్కుకొని లోనికి వెళ్ళిపోయింది. సన్నగా వెక్కిళ్ళ శబ్దం.

కోకిల హాస్టల్‌లో వుండి చదువుకోడం, ఉద్యోగం వచ్చాకే పెళ్ళి అనడం ...

అయితే నాకు వినిపించినవన్ని నీలివార్తల న్నమాట. బాబయి నా దగ్గర విషయం దాచాడన్నమాట. నా కోకికి రెండేళ్ళ క్రితమే పెళ్ళి అయింది. వరకట్నం చావుకి ఆమె బలి అయ్యింది. సజీవ దహనం అయ్యింది.

ఇది నిజం.

ఇదీ నా దేశం. ఇదీ నా ఊరు.

పచ్చని చేలగట్లు, చెట్లు చేమలు, తియ్యని ఊటనీరు అంతరించి కాంక్రీటు వెలిసిన ఈ ఊరు నా ఊరు.

కాదు. ఇది నా ఊరు కాదు. నా ఊరు పోయింది. నా కోకిల పోయింది. నా కోకిల లేని ఊరు నాకు శ్మశానం.

విసురుగా వచ్చి టాక్సీలో కూర్చున్నాను.

టాక్సీ పక్క ఊరు చేరేదాకా కళ్ళు తెరవద లుచుకోలేదు.

అవిశ్రాంతంగా సీటు వెనక్కి తల వాలుస్తూ కళ్ళు మూసుకున్నాను. చెట్లు పుట్టలు దాటి నా ఊరు కదిలిపోతూనే వుంది. పోనీ ... పోనీ ... నాశనం అయిపోనీ ...